



బోనమెత్తిన పెద్దాపూర్

- అంగరంగ వైభవంగా మల్లన్న జాతర
- పాల్గొన్న సుమారు 70వేల మంది భక్తులు

మెట్‌పల్లి రూరల్, మార్చి 31 : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా మల్లన్న బోనాల జాతర నిర్వహించారు. ప్రతి యేటా హోలీ తరువాత వచ్చే మొదటి ఆదివారం గ్రామంలో మ ల్లన్న జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలను పురోహి తుడు ఆసరి మహేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయ కులు జువ్వాడి నర్సింగరావు, జడ్పీటీసీ కాటిపెల్లి రాధశ్రీ-శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం రాత్రి స్వామి వారి కల్యాణాన్ని పురోహితులు జరిపారు. ఆదివారం బోనా ల జాతర నిర్వహించారు. జాతర సందర్భంగా చుట్టు పక్కల జిల్లాల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీసుగడ్, కర్ణాటక, తెలంగాణలోని నలు మూలల నుంచి సుమారు 70వేల మంది భక్తులు పాల్గొన్నారు. స్వామి వారికి భక్తి శ్రద్ధలతో తయారు చేసిన బోనాలను భక్తులు నెత్తిన ఎత్తుకొని శివశక్తుల పోనకాలు, ఒగ్గుకళాకారుల నృత్యాలతో డప్పు చప్పుళ్ల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామి వారికి సమర్పించారు. అనంత రం భక్తులు స్వామి వారికి గొర్రెపిల్లను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సర్పంచ్ కోరెపు రవి, ఆలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దోతుల రమేష్, అధికారులు ఉత్సవ ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనం తరం మల్లన్న స్వామి విగ్రహాన్ని పటు కొని ఆలయ పురోహితుడు ప్రత్యేక రథంపై కూర్చున్నాడు. అనంతరం రథాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షణ చే సి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మల్లన్న జాతరలో ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగకుండా మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర రా వు పర్యవేక్షణలో సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు చిరంజీవి, శ్యా మ్‌రాజ్, కిరణ్, నవీన్, శ్వేతలు పోలీసు బలగాలతో చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కోరెపు రవి, మాజీ ఉపసర్పంచ్ తేలుకంటి గంగాధర్, ఎంపీటీసీ తేలుకంటి శంకరయ్య, ఆలయాభివృద్ధి కమిటీ అధ్య క్షుడు మిట్టపల్లి నారాయణరెడ్డి, వైస్ చైర్మన్లు కచ్చు శ్రీనివాస్, పిల్లి పెద్దమ ల్లేష్‌యాదవ్, మేర్గు రమేష్‌గౌడ్, నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చెపూ రి శ్రీనివాస్‌గౌడ్, రమేష్, రఘుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అలరించిన జ్యోతి హై స్కూల్ మన-ఊరు మన-ఆత్మగౌరవం



నృత్యాలు చేస్తున్న జ్యోతి ఐఐటీ స్కూల్ అకాడమీ విద్యార్థులు

జగిత్యాలరూరల్, మార్చి 31 : జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో పల్లెదనం ప్రతిబింబించేలా మన-ఊరు, మన-ఆత్మగౌరవం పేరిట నిర్వహించిన వినూత్న కార్యక్రమం అలరించింది. ఆదివారం తాటిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాన్ని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ డైరెక్టర్ బియ్యాల హరి చరణ్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల ప్రతిభను పలు నాటికల ద్వారా పల్లె వాతావరణం, పల్లె ప్రాముఖ్యత, ప్రకృతి అందాలు, రైతు గొప్పతనాన్ని చాటిచెప్పేలా ప్రత్యక్షంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరి చరణ్‌రావు, శ్రీధర్‌రావు, రజితరావు, అజితరావు, మౌనిక రావు, ఎంపీటీసీ పూదరి శ్రీనివాస్, ఆంజనేయులు, సత్యం, అబ్దుల్లా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం


అధ్యక్షుడిని సన్మానిస్తున్న జడ్పీ, మున్సిపల్ చైర్ పర్సన్లు

జగిత్యాల టౌన్, మార్చి 31 :వేకువనే లేచి నడవడం, వ్యాయామం చేయడం ఆరోగ్యానికి ఎంతో మేలని జడ్పీ, మున్సిపల్ చైర్ పర్సన్లు దావ వసంత, అడువాల జ్యోతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి అన్నారు. జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఇటీవల సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం కార్యవర్గాన్ని మున్సిపల్ చైర్ పర్సన్లు అభినందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

జగిత్యాల టౌన్, మార్చి 31 : జిల్లా కేంద్రంలోని దగ్గులమ్మ గుడి సమీపంలో ఆదివారం మిల్లత్-ఈ- ఇస్లామియా ఉపాధ్యక్షుడు అయ్యుబ్ ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి హాజరై ముస్లింలకు ముందస్తు రంజాన్ శుభాకంక్షలు తెలియజేశారు. పీసీసీ కార్యదర్శి బండ శంకర్, పీసీసీ సభ్యుడు గిరి నాగభూషణం, ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, నాయకులు రాజేందర్, దేవేందర్‌రెడ్డి ఉన్నారు.

ఆరోగ్య శ్రీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల, మార్చి 31(ఆంధ్రజ్యోతి) : ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. జగిత్యాల పట్టణ కేంద్రంలోని ఓం సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్‌భారత్ సేవలను వసంత ప్రారంభించారు. అనంతరం వైద్యుడు కంభం రూపేష్ మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సే వలు ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి, వైద్యు రాలు కంభం మౌనిక, సందీప్‌మోహన్, గంగాదేవి, అనిల్, అంజయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.



కోరలు చాస్తున్న కల్తీ కల్లు

- నామమాత్రంగా తనిఖీలు
- జోరుగా విక్రయాలు
- మోతాదుకు మించి రసాయనాలతో రోగాలు
- చిత్తవుతున్న యువకులు, గ్రామీణ ప్రజలు

జగిత్యాల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కల్తీ కల్లు కోరలు చాస్తోం ది. కాసుల కోసం కక్కుర్తి పడ్డ కొందరు అక్రమార్కులు తయారు చేస్తున్న మత్తు మాయతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉంది. కల్తీ కల్లుకు బానిసై పలువురు ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛమైన చెట్ల కల్లు విక్రయం అరకొరగానే ఉంటోంది. కల్లు తక్కువ మందు ఎక్కు వ వేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటాలాడుతున్నారు. నిబంధనలను సైతం తుంగలో తొక్కి పలు ప్రాంతాల్లో హైవే, రహదారుల పక్కన కల్లు దు కాణాలు పెట్టి విక్రయిస్తున్నారు. మత్తుకు బానిసైన రైతులు, యువకులు ఉదయం నుంచి రాత్రి వరకు అక్కడే ఉంటూ ఇల్లును గుల్ల చేసుకుంటున్నారని, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మహిళలు వాపోతున్నా రు. అంతేకాకుండా మత్తు కల్లు తాగడంతో ఆరోగ్యాలను పాడు చేసుకుం టూ ఆసుపత్రుల పాలవుతున్నారు.

● ఎలా తయారీ..

నిబంధనల ప్రకారం చెట్టు నుంచి సేకరించిన కల్లు మాత్రమే విక్రయిం చాలి. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఈత చెట్లు, తాటి చెట్లు ఉన్నాయి. ఎక్స యిజ్ శాఖ నుంచి లైసెన్స్ పొందిన గీత కార్మికులు, వ్యాపారులు మాత్రమే కల్లు విక్రయించాల్సి ఉంటుంది. పలు ప్రాంతాల్లో గీత కార్మికులు స్వచ్ఛమైన కల్లును విక్రయిస్తుండగా, మరి కొందరు కల్లులో నీరు, మత్తు పదార్థాలు కలిపి విక్రయి స్తున్నారు. ఇంకొందరు కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. పలువురు వ్యాపారులు కల్తీ కల్లు తయారు చేసి రూ. లక్షలు సంపాదిస్తున్నారు. డైజో ఫాం, అల్ఫ్రాజోలం, క్లోరో హైడ్రేట్, మత్తు కోసం క్లోరోఫాం, రుచి కోసం సాక్రీన్, చిక్కదనం కోసం తెల్ల పౌడర్, నురగ రావడానికి కుంకుడు కాయలు నీళ్లలో కలిపి రోజు వందల లీటర్లలో కొందరు అక్రమార్కులు తయారు చేస్తు న్నారన్న ఆరోపణలు న్నాయి. దీనిని తాగిన పలువురు అనారోగ్యాల పాలవుతున్నారు.

● అధిక మోతాదుతో రోగాలు..

కల్లులో రసాయన పదార్థాలను ఇతర ప్రాంతాల నుంచి రహస్యంగా తీసుకొచ్చి వినియోగిస్తున్నారు. మోతాదుకు మించి తాగితే మెదడు పై తీవ్ర ప్రభావం చూపుతుందని, పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తారని వైద్యు లు చెబుతున్నారు. గతంలో పలు వురు మానసిక సమస్యలు ఎదు ర్కొని ఆసుప త్రుల పాలయిన ఘటనలు సైతం ఉన్నాయని అంటు న్నారు. ఉపాధి నిమిత్తం జగిత్యాల జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన పలువురు యువకులు అక్కడ రసాయనాలు కలిపిన కల్లు దొరకకపోవడంతో వింత వింతగా ప్రవర్తిస్తున్న సంఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. జగి త్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఇటీవల కొందరు మైనర్లు కల్తీ కల్లు సేవించి ఇష్టారీతిగా వ్యవహరించిన సంఘటన సైతం చోటుచేసుకుంది. కొందరు నకిలీ వ్యాపారులు కల్లు తయారీకి యూరియా సైతం వినియో గిస్తున్నారన్న ప్రచారం ఉంది. దీనివలన గ్యాస్ ట్రబుల్, కడుపులో మంట, కడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.

● ధనార్జనే ధ్యేయంగా...

జిల్లాలోని పలు ప్రాంతాల్లో కల్లులో మత్తు పదార్థాలు, నీరు, సాక్రిన్ వంటివి కలిపి పలువురు యథేచ్ఛగా విక్రయాలకు పాల్పడుతున్నారు. మరికొందరు కృతిమంగా రసాయనాలతో తయారు చేసిన కల్తీ కల్లు విక్రయిస్తూ ధనార్జనకు పాల్పడుతున్నారు. దీనిని సేవించిన వారు మత్తు కు బానిసలవుతున్నారు. జిల్లా కేంద్రంలోని పలు చుట్టు పక్కల ప్రాంతా లతో పాటు మండల కేంద్రాలు, మేజర్ పంచాయతీలలో సొసైటీల పేరి ట విక్రయిస్తు న్నారు. ఈ విషయం ఎక్సయిజ్ అధికారులకు తెలిసిన ప్ప టికీ పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిబంధనల ప్రకారం డిపోల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపి రసాయనా లు మోతాదుకు మించి ఉన్నట్లు నిర్ధారణ అయితే దుకాణం నిర్వాహకుడి లైసెన్స్ రద్దు చేయాల్సి ఉంటుంది.

● ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తేనే మేలు...

చెట్టు కల్లు ఆరోగ్యదాయకం కావడంతో ప్రభుత్వం గీత కార్మిక వృత్తికి కుటీర పరిశ్రమ హోదాను ఇచ్చింది. ఇందులో భాగంగా రెండు రకాల అనుమతులు జారీ చేస్తోంది. మొదటిది టీఎఫ్‌టీ (ట్రీ ఫర్ ట్యాపర్) కింద గీత కార్మికులు సొంతంగా కల్లు గీసి విక్రయించుకునే అవకాశాలున్నాయి. రెండవది టీసీఎస్ (కల్లు సహకార సంఘం) కింద కార్మికులంతా సంఘంగా ఏర్పడి అమ్మకాలు జరుపుకోవచ్చును. లాభ నష్టాలు వారే భరించాల్సి ఉంటుంది. ఇలా జగిత్యాల జిల్లాలో పలు సొసైటీలు, టీఎఫ్‌టీ అనుమతులు పొందారు. జిల్లాలో రెండు రకాల ధృవీకరణలు పొందిన వారు సైతం ఉన్నారు. కొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే దొంగచాటు గా విక్రయిస్తున్నారు. కల్తీ కల్లు తయారీ బహిరంగంగా సాగుతున్నా ఎక్స యిజ్ అధికారులు చూసి చూడనట్లు ఉండడం విమర్శలు తావిస్తోంది. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే సాక్ష్యాలతో సహ పట్టుకోవచ్చని పలువురు అంటున్నారు.

విహార యాత్రలో' ఆదర్శ పాఠశాల విద్యార్థులు'

గొల్లపల్లి, మార్చి 31 : గొల్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రాముఖ్యత గల ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు విజ్ఞాన విహార యాత్రలకు ఆదివారం తరలివెళ్లారు. పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రా జ్‌కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా కరీంనగర్ మిల్క్ డైరీ, ఎలగందల్ కోటను సందర్శించారు. ఎలగందల్ కోటను సందర్శించగా, కోట చారిత్రక నేపథ్యం గూర్చి, దాని ప్రాముఖ్యత గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కొంతం నగేష్, ఉపాధ్యాయులు రమణ, రాజశే ఖర్, మురళీధర్, రాజేశ్వర్, సంధ్యారాణి, సంధ్య, హరిప్రియ, అన్నపూర్ణ, సంధ్య, అర్చనతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

ధర్మపురి, మార్చి 31: పీఎం శ్రీ స్కీం పాఠశాలల ఉన్నతీకరణ, సౌకర్యాల పెంపు పతాకం కింద ఎంపికైన ధర్మపురి మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్ విద్యార్థులు ఆదివారం విజ్ఞాన యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా కరీంనగర్‌లోని నుస్తులాపూర్‌లో గల కరీంనగర్ పాల డైరీని విద్యార్థులు సందర్శించారు. అనంతరం జింకల పార్కును, ఉజ్వల పార్కును, డ్యామ్, తీగల వంతెనను సందర్శించారు. విద్యార్థులు అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బుచ్చన్న సార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్	6:36	సోమవారం
సహర్	4:49	మంగళవారం



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


కొనుగోళ్లను ప్రారంభిస్తున్న సీఈవో రాంసుధాకర్ రావు

గొల్లపల్లి, మార్చి 31 : యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గొల్లపల్లి సింగిల్‌విండో సీఈవో రాంసుధాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె, నందిపల్లె, రాపల్లె, ఇస్రాజ్‌పల్లె, వెన్గుమట్ల, అబ్బాపూర్, రాఘవ పట్నం, గంగాదేవి పల్లె, అగ్గిమల్ల, గుంజపడుగు, బుగ్గారం మండలం గంగాపూర్, శెకల్ల గ్రామాల్లో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గొల్లపల్లి సింగిల్‌విండో ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ రంగ సంస్థలకే వరి ధాన్యంను విక్రయించి ప్రభుత్వ మ ద్దతు ధరను పొందాలని సీఈవో రైతులకు సూచించారు. ధాన్యం విక్రయానికి కేంద్రాలకు వచ్చే రైతులకు కనీస వసతులు కల్పించాలని, ధాన్యం విక్రయంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోళ్లు సాఫీగా, సజావుగా సాగేలా రైతులు సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమాల్లో సుద్దాల స్వరూప, శైలజ, మారంపల్లి వెంకటేష్, వావిలాల పవన్, వీరమల్లు తదితర సింగిల్‌విండో సిబ్బందితో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కొడిమ్యాల, మార్చి 31 : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై ఉన్న మండలంలోని దొంగలమర్రి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు.

కార్పొరేషన్‌ల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం : ఎమ్మెల్సీ


జగిత్యాల టౌన్, మార్చి 31 :రాష్ట్రంలో అన్ని కులాల సంక్షేమమే ధ్యేయంగా కార్పొరేషన్‌ల ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రోడ్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్ ఆవరణలో ఆదివారం ఆర్యవైశ్యులు జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జీవన్‌రెడ్డితో పాటు కోరుట్ల నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావులు హాజరై ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం నాయకులు ఉన్నారు.


సమావేశంలో పాల్గొన్న జీవన్ రెడ్డి, నర్సింగరావుతో ఆర్య వైశ్యులు







ద్విచక్రవాహనం, ఆటో ఢీ: ఒకరి మృతి

తంగళ్లపల్లి, మార్చి 31: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని ఆటో ఢీకొనడంతో ఒకరు మృతిచెందారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన హోటల్ నిర్వాహకుడు బోడ సురేష్ (40) ఆదివారం సాయంత్రం ద్విచక్రవాహనంపై తంగళ్లపల్లి నుంచి సిరిసిల్లకు వస్తుండగా వెనకనుంచి గుర్తు తెలియని ఆటో ఢీకొట్టింది. దీంతో సురేష్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. 108 వాతిహనంలో సురేష్‌ను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అనుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతిచెందాడు. మృతునికి భార్య ఉమ, కుమారుడు శ్రీహర్షిత్ ఉన్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గన్నేరువరం, మార్చి 31, మండలంలోని చొక్కారావుపల్లి బిక్కవాగు నుంచి అనుమతులు లేకుండా మండలంలోని జంగపల్లి గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి చంద్రయ్య ట్రాక్టర్‌ను ఆదివారం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తాండ్ర నరేష్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

బోయినపల్లి, మార్చి 31: బోయినపల్లి పెట్రోల్ పంప్ సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. వివరాల ప్రకారం వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన భారతి (50), సమీపబంధువు శ్రీకాంత్‌తో కలిసి ద్విచక్రవాహనంపై గంగాధర మండలం రంగారావుపల్లిలో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. బంక్ సమీపాన ఆటోను ఢీకోట్టి కింద పడిపోయారు. ఈప్రమాదంలో భారతి అక్కడిక్కడే మృతిచెందగా శ్రీకాంత్‌కు గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పృథ్వీధర్‌గౌడ్ తెలిపారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

ముస్తాబాద్, మార్చి 31: ముస్తాబాద్ మండల కేంద్రంలో ఓ మహిళా ఉరేసుకొని ఆత్మహత్య పాల్పడిన ఘటన ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొర్రె లలిత (50) అనే మహిళ అనే మహిళా మానసిక సమస్యలతో బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వారికి ఇద్దరు కుమారులున్నారు. భర్త కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు గాయాలు

చందుర్తి మార్చి 31 : చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులోని కోళ్ల ఫారం సమీపంలోని మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఇద్దరి యువకులకు గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం రుద్రంగి మండలం మానాల చెందిన నాగరాజు అనే యువకుడితో పాటు మరో యువకుడు ద్విచక్ర వాహనంపై వేములవాడ నుంచి మానాలకు వెళుతుండగా మల్యాల గ్రామంలోని మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కింద పడడంతో ఇద్దరికీ గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో వేములవాడలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. విచారణ జరుపుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కేసు

గన్నేరువరం, మార్చి 31: మండలంలోని మాదాపూర్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన బీజేపీ నాయకులపై కేసు నమోదు అయింది. గ్రామంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఆదివారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన బీజేపీ నాయకులు బండి తిరుపతి, కాంతాల రాజిరెడ్డి, మాడుగుల రామకృష్ణా రెడ్డి, గంగాధర శ్రీకాంత్‌పై ఎఫ్ఎస్‌టి టీమ్ ఇంచార్జి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తాండ్ర నరేష్ తెలిపారు.

తల్లిపై కొడుకు హత్యాయత్నం

మంథని, మార్చి 31: మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన తీగల శాంత పై ఆమె చిన్న కొడుకు అయిన హరీష్ మద్యానికి బానిసై ఆదివారం కత్తితో దాడి చేసి గాయపరిచినట్లు ఎస్‌ఐ వెంకటకృష్ణ తెలిపారు. ఉదయం సమయంలో తన తల్లిని డబ్బులు ఇవ్వమని తిట్టి, కొట్టడంతో అంతటితో ఆగకుండా తన తల్లిని చంపాలనే ఉద్దేశ్యంతో ఒక కత్తిని తీసుకొని ఆమె వీపు భాగంలో పొడిచినట్లు తెలిపారు. తన తల్లిపై హత్యాయత్నం చేసిన హరీష్ పై చర్య తీసుకోవాలని కూతురు తీగల మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు.









ఎన్టీపీసీ 'రెండో దశ'తో ఒప్పందానికి నో!

2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం.. కరెంటు కొనుగోలుకు సర్కారు విముఖత

- విద్యుత్తు వచ్చేది 5-8 ఏళ్ల తర్వాతే!
- అప్పటికి రూ.8-9 మధ్య యూనిట్ ధర
- ఒప్పందం చేసుకుంటే రాష్ట్రానికి గుదిబండే!



హైదరాబాద్ మార్చి 31 (ఆంధ్రజ్యోతి): రామగుండంలో ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన రెండో విడత తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్తు కేంద్రం నుంచి కరెంటు కొనుగోలు చేస్తే రాష్ట్రానికి పెనుభారంగా మారే ప్రమాదం ఉందని ప్రభుత్వం అంచనా వేసింది. 2400 మెగావాట్ల సామర్థ్యంతో తలపెట్టిన ఈ విద్యుత్కేంద్రం నిర్మాణానికి ఐదు నుంచి ఎనిమిదేళ్లు పడుతుందని.. అప్పటికి ఇక్కడి నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తు ధర యూనిట్‌కు రూ.8-9కి ఎగబాకుతుందని రాష్ట్ర ఇంధన శాఖ అంచనాకు వచ్చింది. బహిరంగ మార్కెట్లో ఇంతకంటే తక్కువ ధరకే విద్యుత్తు లభిస్తుండగా, భారీ ధరతో 25 ఏళ్ల పాటు కరెంటు కొనుగోలుకు దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంటే రాష్ట్ర ప్రజలపై రూ.వేల కోట్ల అనవసర భారం పడుతుందని తేల్చింది. ఈ నేపథ్యంలో ఎన్టీపీసీతో ఎలాంటి విద్యుత్తు కొనుగోలు ఒప్పందం చేసుకోరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. త్వరగా ఒప్పందం చేసుకోకపోతే ఇతర రాష్ట్రాలతో అగ్రిమెంట్ చేసుకుని విద్యుత్కేంద్రం నిర్మిస్తామని ఎన్టీపీసీ ఇటీవల అల్టిమేటం జారీ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై సమీక్షించి, కొనుగోలు ఒప్పందం చేసుకోరాదని నిర్ణయించింది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో విద్యుత్తు కొరతను తీర్చడానికి ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4000 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని పునర్విభజన చట్టం-2014లో కేంద్రం హామీ ఇవ్వగా, తొలి విడత కింద 1600 మెగావాట్ల విద్యుత్కేంద్రం నిర్మాణాన్ని ఇటీవల ఎన్టీపీసీ పూర్తి చేసింది. రెండో విడత కింద 2400 మెగావాట్ల ప్లాంట్లను నిర్మించాల్సి ఉంది. తొలి విడత విద్యుత్తు ధర యూనిట్‌కు రూ.5.90 ఉండగా, ఒప్పందం కారణంగా కొనుగోలు చేయక తప్పని పరిస్థితి ఉంది.

గత సర్కారు తప్పిదమే..!

పదేళ్లలో గత ప్రభుత్వం చేసిన పాపాలు రాష్ట్రంలో విద్యుత్తు సంస్థలకు గుదిబండగా మారాయని కాంగ్రెస్ సర్కారు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. రెండో విడతలో 2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణానికి ఎన్టీపీసీతో ఒప్పందం చేసుకోకుండా 10 ఏళ్లపాటు జాప్యం చేయడమే దీనికి కారణమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అప్పట్లో ఒప్పందం చేసుకొని ఉంటే ఇప్పటికే నిర్మాణం పూర్తయి, తక్కువ ధరకు రాష్ట్రానికి కరెంటు వచ్చేదని చెబుతున్నాయి. ఇప్పుడు ఒప్పందం చేసుకుంటే భవిష్యత్తులో రాష్ట్రానికి గుదిబండగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

కొత్త థర్మల్ ప్లాంట్లకు స్వస్తి..

దామరచర్లలో తెలంగాణ జెన్‌కో నిర్మిస్తున్న 4000 మెగావాట్ల యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం నాలుగేళ్ల కిందే పూర్తి కావాల్సి ఉండగా, ఇంకా పనులు సాగుతున్నాయి. జాప్యంతో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగింది. కాలం చెల్లిన సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించిన భద్రాద్రి విద్యుత్తు కేంద్రం వ్యయం సైతం భారీగా పెరగడంతో దాని విద్యుత్తు ధరలూ పెరిగిపోయాయి. యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్ల నిర్మాణంలో తీవ్ర అవినీతి ఆరోపణలు రావడంతో కాంగ్రెస్ సర్కారు న్యాయ విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మళ్లీ కొత్త థర్మల్ విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణం జోలికి వెళ్లవద్దని ప్రభుత్వం ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ప్రత్యామ్నాయంగా మార్కెట్‌లో రూ.2-4కు యూనిట్ చొప్పున లభిస్తున్న పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచుకోవాలని నిర్ణయించింది. సౌర, జల, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్తుపై దృష్టిపెట్టాలని నిర్ణయించింది.

బాసర ఆలయంలో విజిలెన్స్ తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

సెంట్రల్ స్టోర్‌లో ఉన్న సరుకులను పరిశీలించారు. సరుకుల నాణ్యత, బ్రాండ్‌లు రికార్డుల్లో పేర్కొన్న ప్రకారం ఉన్నాయో లేదో సరి చూశారు. టెండరులో ఉన్న బ్రాండ్‌లు, క్వాలిటీ కాకుండా ఇతర సరుకులు ఉన్నట్లు, రికార్డుల్లో ఉన్న సరుకులకు, స్టోర్ రూమ్‌లో ఉన్న సరుకుల లెక్కలకు తేడాలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఆలయ కార్యాలయంలో దాదాపు 5 గంటల పాటు రికార్డులను పరిశీలించారు. సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన ప్రతీ బిల్లును తనిఖీ చేశారు. జాబితాలో దాదాపు 70 శాతానికి పైగా సరుకుల ధరలు మార్కెట్ రేటు కంటే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఈ విషయంలో ఆలయ అధికారులపై విజిలెన్స్ అధికారి అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఎంఆర్‌పీ కూడా చూడకుండా టెండరును ఎలా నిర్ధారణ చేస్తారని అధికారులను ప్రశ్నించారు. విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా రావడంతో ఆలయ ఈవో హైదరాబాద్ నుంచి హుటాహుటిన బాసర వచ్చారు. కాగా, విజిలెన్స్ అధికారుల ఇచ్చే నివేదిక ఆధారంగా దేవాదాయ శాఖ చర్యలు తీసుకుంటుంది.

పంట నష్టం పరిహారమేదీ?

ఏడాదిగా ఎదురుచూస్తున్న రైతన్నలు.. గతేడాది మార్చి, ఏప్రిల్‌లో 1,51,545 ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

- ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇస్తామన్న గత ప్రభుత్వం
- నేటికీ అందని రెండో విడత పంట నష్టపరిహారం
- కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఇవ్వాలని రైతుల వేడుకోలు



జగిత్యాల జిల్లా మోరపల్లిలో నేలవాలిన మొక్కజొన్న (ఫైల్)

జనగామ/జగిత్యాల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): అన్నదాతలు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు అకాలవర్షానికి నేలపాలయ్యాయి. వడగళ్ల వానలు, ఈదురుగాలులు పంటలను అతలాకుతలం చేశాయి. రైతన్న వేదనను చూసిన ప్రభుత్వం.. వారికి పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చింది. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.10 వేల చొప్పున ఇస్తామని చెప్పింది. కానీ, ఏడాది కాలం గడిచిపోతున్నా.. ఇప్పటికీ రైతులకు పరిహారం అందలేదు. ఇంకా వారికి ఎదురుచూపు తప్పలేదు. గతేడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో వరి, మామిడి, మొక్కజొన్న తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కోత దశకు వచ్చిన పంట కావడంతో వడగళ్ల దెబ్బకు గింజలన్నీ నేలరాలి రైతులకు కడగళ్లను మిగిల్చాయి. అధికారుల ద్వారా పంట నష్టం వివరాలను తెప్పించుకున్న నాటి ప్రభుత్వం.. నష్టపోయిన రైతులందరికీ పరిహారం చెల్లిస్తామని చెప్పినా.. కేవలం మార్చి నెలకు సంబంధించిన పరిహారాన్ని మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేసింది. అయితే మార్చి నెలలో జరిగిన నష్టం కన్నా ఏప్రిల్‌లో రెట్టింపు నష్టం సంభవించింది. కానీ, ఏప్రిల్‌లో జరిగిన నష్టానికి సంబంధించిన పరిహారాన్ని మాత్రం రైతులకు నేటికీ ఇవ్వలేదు. ఇందుకోసం రూ.151.54 కోట్లు విడుదల చేస్తున్నట్లు ఆనాడు ప్రకటించినా రైతుల ఖాతాల్లో మాత్రం జమ కాలేదు.

రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం..

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.28 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందన్న విషయాన్ని నాడు ఖమ్మం జిల్లాలో పంటల పరిశీలన సందర్భంగా అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇందులో మొక్కజొన్న 1,29,446 ఎకరాలు, వరి 72,709 ఎకరాలు, మామిడి 8,865 ఎకరాల్లో నష్టపోయిందని పేర్కొన్నారు. గతేడాది మార్చి 23న ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో కేసీఆర్ పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పంటనష్టం జరిగిన 26 జిల్లాల్లో వ్యవసాయాధికారులు సర్వే నిర్వహించి 1,51,545 ఎకరాల్లో నష్టం జరిగినట్లు తేల్చారు. దీనికి సంబంధించి ఎకరానికి రూ.10 వేల చొప్పున రూ.151.54 కోట్లు విడుదల చేస్తున్నట్లు గతేడాది జూన్‌లో కేసీఆర్ సర్కారు ప్రకటించింది. మొత్తం 1,30,988 మంది రైతులు పరిహారానికి అర్హులుగా పేర్కొంది. అయితే మార్చి నెల పరిహారాన్ని మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేసింది. కాగా, జగిత్యాల జిల్లాలో గతేడాది మార్చి, ఏప్రిల్‌తోపాటు జూలైనూ కలిపి 73,686 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో మార్చిలోనే 6,199 ఎకరాల్లో పంటలు దెబ్బతినగా.. కేవలం 532 ఎకరాలకే పరిహారం చెల్లించారు. ఏప్రిల్‌లో 52 వేల ఎకరాల్లో, జూలైలో భారీ వర్షాలకు 15,487 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లగా.. ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదు. మొత్తంగా రెండో విడతకు సంబంధించి 20,160 మంది రైతులకు పరిహారం కింద రూ.36.69 కోట్లు చెల్లించాల్సి ఉంది.

ఆర్థిక శాఖలో పెండింగ్..

రెండో విడత పంట నష్టం పరిహారానికి సంబంధించిన నిధులు ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో 2 విడతలకు సంబంధించి రూ.151.54 కోట్లు విడుదల చేయగా వాటికి ఫైనాన్స్ క్లియరెన్స్ లభించలేదని అధికారులు చెబుతున్నారు. క్లియరెన్స్ వస్తే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే అవకాశముంది. దీనిపై కొత్త ప్రభుత్వం దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

ఏడు ఎకరాల్లో పంట నష్టపోయాను



గతేడాది యాసంగిలో ఏడెకరాల్లో వరి పంట సాగు చేస్తే వడగళ్లు, ఈదురుగాలుల కారణంగా పంటంతా నాశనమైంది. చేతికొచ్చిన గింజలన్నీ చేలోనే రాలిపోయి ఏమీ చేతికిరాలేదు. పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. అధికారులు సర్వే చేసి పంట నష్ట పరిహారం అందిస్తామని చెప్పారు. కానీ, ఏడాది దాటుతున్నా ఒక్క పైసా పరిహారం రాలేదు. అధికారులను అడిగితే ప్రభుత్వం వద్దే పైసలు ఆగిపోయాయని చెబుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పరిహారాన్ని అందించాలి.

- గొడ్డేటి రాజు, గానుగుపహాడ్, జనగామ జిల్లా

రేపు తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు

తిరుమల, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో మంగళవారం శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల తొమ్మిదో తేదీన ఉగాది ఆస్థానం సందర్భంగా మంగళవారం శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వహించనున్నారు. ఉదయం 6 నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుండటంతో వీఐపీ బ్రేక్‌ను టీటీడీ రద్దు చేసింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇప్పటికే ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను రద్దు చేసిన విషయం తెలిసిందే. ప్రొటోకాల్ పరిధిలో స్వయంగా వచ్చే వీఐపీలకు, ట్రస్టు దాతలకు మాత్రమే బ్రేక్ దర్శన టికెట్లను జారీ చేస్తున్నారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నేపథ్యంలో వీటిని కూడా రద్దు చేస్తున్నట్టు టీటీడీ తెలిపింది. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో తిరుమల శ్రీవారి శ్రీవాణి ట్రస్టుకు గడిచిన 15 రోజుల్లో రూ.22.75 కోట్ల విరాళాలు అందాయి. ఎన్నికల కోడ్ కారణంగా మార్చి 16వ తేదీ నుంచి వీఐపీ బ్రేక్ సిఫారసు లేఖలను టీటీడీ రద్దు చేసింది. ఈ క్రమంలో శ్రీవాణి ట్రస్టుకు రూ.10వేల విరాళం అందించి రూ.500 బ్రేక్ దర్శన టికెట్లను కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగింది.

బెంగాల్‌లో తుఫాను బీభత్సం

- నలుగురి మృతి, 200 మందికి గాయాలు

కలకత్తా, మార్చి 31: పశ్చిమ బెంగాల్‌లోని జల్పాయిగురి జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ తుఫాను కారణంగా పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. చెట్లు, హోర్డింగులు, కరెంటు స్తంభాలు నేల కూలాయి. పలు వాహనాలు తిరగబడ్డాయి. దాంతో నలుగురు మృతి చెందగా, 200 మందికిపైగా గాయపడ్డారు. మృతి చెందిన వారికి పశ్చిమ బెంగాల్ సీఎం మమత సానుభూతి తెలిపారు. వారి కుటుంబసభ్యులకు తగిన పరిహారం అందజేస్తామని ప్రకటించారు. గాయపడిన వారికి ప్రభుత్వమే చికిత్స అందిస్తుందని హామీ ఇచ్చారు. కల్లోలిత ప్రాంతాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించారు. బెంగాల్ వరదల్లో మరణించిన వారికి ప్రధాని మోదీ సానుభూతి ప్రకటించారు.

జగన్ నిర్వాకంతో ఏపీ ఖజానా ఖాళీ

అప్పు తీసుకోకపోతే పూటైనా గడవదు... పింఛన్లు ఇవ్వడానికి డబ్బు లేక టీడీపీపై నెపం మోపే యత్నం: చంద్రబాబు

- మార్కాపురం, ఎమ్మిగనూరు, బాపట్లల్లో భారీ బహిరంగ సభలు



బాపట్ల/కర్నూలు/ఒంగోలు, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సీఎం జగన్ నిర్వాకంతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఖజానా ఖాళీ అయిందని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. అప్పు తీసుకోకపోతే పూటగడవని స్థితికి ప్రభుత్వం చేరుకుందన్నారు. ప్రస్తుతం పింఛన్లు ఇవ్వడానికి కూడా డబ్బులేక.. ఆ నెపం టీడీపీపై మోపే ప్రయత్నం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ప్రజాగళం యాత్రలో భాగంగా ఆదివారం ఆయన ప్రకాశం జిల్లా మార్కాపురం, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగిన భారీ బహిరంగ సభల్లో ప్రసంగించారు. జగన్ ఈ ఐదేళ్లలో రూ.13 లక్షల కోట్ల అప్పు చేశాడని, వాటిని ఆయన రోత పత్రిక తీరుస్తుందా.. భారతీ సిమెంట్స్ తీరుస్తుందా అని నిలదీశారు. ఈ సీఎం నమ్మించి గొంతు కోసే రకమని దుయ్యబట్టారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకొంటూ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదన్నారు. ఈ ప్రాంతంలో 52 అసెంబ్లీ స్థానాలుంటే గత ఎన్నికల్లో 49 మంది వైసీపీ ఎమ్మెల్యేలను గెలిపించారని.. కానీ ఒక్క పనైనా చేశాడా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టయినా పూర్తి చేశాడా.. కర్నూలు ప్రాంతానికి కనీసం నీళ్లు ఇవ్వాలన్న ఆలోచనైనా చేశాడా.. పేదలు, యువత భవిష్యత్ గురించి ఆలోచించాడా అని నిలదీశారు. ఆయన రాయలసీమ ద్రోహి అని.. ఒక్క ఓటు వేసినా మన నెత్తిన మనమే చెత్తవేసుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. బటన్ నొక్కి ప్రజల సంక్షేమమని ప్రతిరోజూ చెబుతున్నాడని.. అలాగైతే మద్య నిషేధం, జాబ్ కేలెండర్, డీఎస్సీలపై ఎందుకు నొక్కలేదని ప్రశ్నించారు. తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచాడని.. ఆర్టీసీ, పెట్రోలు, డీజిల్, నిత్యావసరాల ధరలు పెరిగి జనం అల్లాడుతుంటే.. వాటిని తగ్గించే బటన్ ఎందుకు నొక్కలేదన్నారు. 'సంక్షేమం పేరుతో రూ.10 ఇచ్చి రూ.100 లాగేసుకుంటున్నాడు. బటన్ నొక్కి ఇచ్చింది ఎంత? ప్రజల నుంచి నొక్కింది ఎంత? అందులో మీరు బొక్కింది ఎంత' అని నిలదీశారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీ కన్నా తెలంగాణలో తలసరి ఆదాయం 35 శాతం అధికంగా ఉంటే 2014-19లో దానిని 27 శాతానికి తగ్గేలా చేశామని.. జగన్ వచ్చాక తేడా 45 శాతానికి పెరిగిందని.. బటన్ నొక్కి పేదల సంక్షేమం చేస్తే ఇంత వ్యత్యాసం ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న శని మే 13తో విరగడైపోతుందని చెప్పారు.

ఫ్యాన్ చెత్తబుట్టలోకే..

ఈ ఎన్నికల్లో ఫ్యాన్ ముక్కలై చెత్తబుట్టలో పడేయడం ఖాయమని చంద్రబాబు అన్నారు. "ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని, విధ్వంసకర వైసీపీ పాలన అంతం కావాలన్న ఉద్దేశంతో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పొత్తుకు ఆద్యుడు పవన్. మూడు పార్టీలు కలవడం మాకోసం, మా రాజకీయాల కోసం కాదు. ప్రజలు గెలవాలి, ఏపీ బాగుండాలన్న ఉద్దేశంతోనే! ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తించాలి. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయాలంటే కేంద్రం సహకారం అవసరం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నాం. మేం కలిస్తే జగన్ ఎందుకు కంగారు పడుతున్నాడు? ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఎన్డీయే అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు పోతాయని రెచ్చగొడుతున్నారు" అని మండిపడ్డారు.

కూటమి విజయం ఖాయం: పవన్

- వైసీపీ దోపిడీని అరికడితే అన్ని పథకాలకు నిధులు వస్తాయి
- పింఛన్లు అందేలా చూడండి.. 3 పార్టీల నేతలకు జనసేనాని పిలుపు



పిఠాపురం, మార్చి 31: రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి రాబోయేది జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి ప్రభుత్వమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు. భారీ మెజారిటీతో సీట్లు గెలవబోతున్నామని తెలిపారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఏ సంక్షేమ పథకం ఆగిపోదని.. ఈ విషయాన్ని స్పష్టంగా అందరికీ తెలియజేయాలని మూడు పార్టీల నేతలకు పిలుపిచ్చారు. ఆదివారం కాకినాడ జిల్లా పిఠాపురం మండలం కుమారపురం గోకులం గ్రాండ్‌లో ఆదివారం పిఠాపురం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి సైబరాబాద్ వంటి ప్రత్యేక నగరాన్ని తయారు చేసిన అనువజ్ఞుడు, టీడీపీ అధినేత చంద్రబాబును జగన్ ప్రభుత్వం అకారణంగా, కక్షపూరితంగా జైలులో పెట్టినప్పుడు బాధేసిందని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం వెళ్తున్నప్పుడు దారిపొడవునా టీడీపీ కార్యకర్తలు తమ నాయకుడి కోసం పడిన తపన తనను కదిలించిందని, అందుకే సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిశాక తన వంతుగా ఏదైనా చేయాలని భావించి కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి వెళ్తాయని ప్రకటించానని ఆయన తెలిపారు. అప్పుడు తాను చెప్పినట్లుగానే బీజేపీ తమతో కలిసి వచ్చిందని చెప్పారు. ఆ పార్టీ కోసం ఎంపీ సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తాను పొత్తు కోసం ఎంత తపించానో.. మూడు పార్టీల నాయకులు గెలుపు కోసం అంతే కష్టపడాలని సూచించారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమించి పనిచేయాలని కోరారు. 'ఇప్పుడు ఇస్తున్న పథకాల కంటే అధికంగానే సంక్షేమ ఫలాలు పంచుతాం. మద్యం, గంజాయి, ఇసుక, ల్యాండ్ మాఫియా వంటి వాటిని అరికడితే అన్ని పథకాలకు కచ్చితంగా డబ్బులు సర్దుబాటవుతాయి. వైసీపీ దోపిడీ అరికడితే అప్పులు చేయకుండానే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు. ఎన్నికల కోడ్ వల్ల ప్రతినెలా ఒకటో తేదీన అందాల్సిన సామాజిక పింఛన్లు ఈ నెల ఆలస్యం కావచ్చు. వలంటీర్లు లేకుండా పింఛన్లు సక్రమంగా పంపిణీ చేసేందుకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నియామవళికి అనుగుణంగా అధికారులకు సహకరించాలి' అని సూచించారు.

ఉత్తరాదిపై మజ్లిస్ గురి!

- యూపీ, బిహార్‌లో ఖరారైన పొత్తులు
- వ్యూహాత్మకంగా హిందువులకూ టికెట్లు

హైదరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు హైదరాబాద్ పాతనగరంలో.. ఎంసీహెచ్(ప్రస్తుతం జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పత్తర్‌గట్టి డివిజన్ నుంచి విజయభేరీ మోగించిన మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్(ఎంఐఎం) క్రమంగా జాతీయ పార్టీగా ఎదుగుతోంది. ఈ క్రమంలో బిహార్, యూపీల్లో ఓటుబ్యాంకును.. ఓట్ల శాతాన్ని పెంచుకుంటూ ముందుకు పోతోంది. ఈ క్రమంలో ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో తమకు సిటింగ్ స్థానం ఉన్న మహారాష్ట్రతో పాటు.. యూపీ, బిహార్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించింది. "మేము బీజేపీకి వ్యతిరేకం. అలాగని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి మద్దతు కాదు. ఇండియా కూటమి కేవలం ఎన్నికల అవసరాలకే పరిమితం. మైనారిటీ, బడుగు వర్గాల అభ్యున్నతికి మేం పనిచేస్తాం" అని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. యూపీలో డాక్టర్ పల్లవి పటేల్ నాయకత్వంలోని అప్నాదళ్(కామెరవాడి)తో కలిసి పోటీ చేస్తామని ఆదివారం ఆయన ప్రకటించారు. ప్రగతిశీల మానవ్ సమాజ్ పార్టీ, రాష్ట్రీయ ఉదయ్ పార్టీతోనూ పొత్తు ఉంటుందని, బిహార్‌లోనూ ఎన్డీయే-ఇండియా కూటముల్లో లేని పార్టీలను కలుపుకొనిపోతున్నట్లు వివరించారు. ఉత్తరప్రదేశ్‌లో ఏడు, బిహార్‌లో 11 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. బిహార్‌లో ఐదు చోట్ల హిందువులకు మజ్లిస్ టికెట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో గతంలో ఎంవీఏతో కలిసి పోటీ చేసిన మజ్లిస్.. ఈ సారి ఒంటరిగా వెళ్తోంది. తమ పార్టీ ఔరంగాబాద్ సిటింగ్ ఎంపీ ఇంతియాజ్ జలీల్ అదేస్థానంలో పోటీ చేయనుండగా.. మైనారిటీల బలం ఎక్కువగా ఉన్న మరో నాలుగు చోట్ల మజ్లిస్ బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో సమీకరణాలు అనుకూలంగా లేనందున పోటీ చేయడం లేదని మజ్లిస్ వర్గాలు తెలిపాయి.

మహనీయుడు జువ్వాడి రత్నాకర్‌రావు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోరుట్ల, మార్చి 30 : మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు మహనీయుడని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జువ్వాడి భవనంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రత్నాకర్‌రావు చాయ చిత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయ నాయకుడని, వారి సిద్ధాంతాలు నేటికి అనుసరణీయమన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో అన్ని ప్రాంత్రాల అభివృద్ధికి కృషి చేసాడన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి విచ్చేసిన అది శ్రీనివాస్‌ను కాంగ్రెస్ నాయకులు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, నయిం, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, బుస రాజేశ్వర్, ఇంద్రాల హరీష్, తేలు రాజుకుమార్, చెదలు సత్యనారాయణ, కటకం దివాకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ మృతి

ఇబ్రహీంపట్నం, మార్చి 31: మండలంలోని సత్యక్కపల్లె గ్రామానికి చెందిన బక్కశెట్టి రాజలింబాద్రి(57) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. రాజలింబాద్రి రెండేళ్ల క్రితం అప్పు చేసి నూతనంగా ఇళ్లు నిర్మించుకున్నాడు. ఆ అప్పును ఎలా తీర్చాలని మానసికంగా బాధపడుతూ మద్యానికి అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో ఈ నెల 27న తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి అక్కడ ఉన్న పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెట్‌పల్లి ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. రాజలింబాద్రికి ముగ్గురు కొడుకులు ఉన్నారు. పెద్ద కొడుకు వేంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు



కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీ సభ్యురాలితో జువ్వాడి

కోరుట్ల, మార్చి 31 : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని జువ్వాడి భవనంలో 8వ వార్డు కౌన్సిలర్ మెర్గాడ్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరగా అతనికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సింగరావు మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గత ప్రభుత్వం చేసిన అవనీతితోనే రాష్ట్ర అప్పుల పాలు అయిందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను చూసి ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు, గ్రంథాలయ కమిటీ జిల్లా మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల ప్రియంక-సురేష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు ప్రణీత్, లింబాద్రిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాంబాబు

మెట్‌పల్లి, మార్చి, 31 : ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణానికి చెందిన మంచాల రాజ్‌కుమార్ కూతురు చందన ఎంబీబీఎస్ పూర్తి చేసుకోవడంతో ఆమెను ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి మెమెంటోను అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై పెట్టుకున్న నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలన్నారు. ఆర్యవైశ్యుల్లో వెనుకబడి వారికి చదువుకోసం ఆర్థిక సయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి విద్యాకమిటీ అధ్యక్షుడు పడిగల శ్రీనివాస్, కార్యదర్శి బండారి సదాశివకుమార్, నాయకులు కోట కిరణ్, ఎల్మీ రవి, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, చకినం కేదార్‌నాథ్, అరుణ్,

కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

కోరుట్ల, మార్చి 31 : తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయి అండ్ టీచర్స్ అసోసి యేషన్ కోరుట్ల శాఖ కార్యవర్గాన్ని ఆదివారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా రవిశంకర్, గౌరవ అధ్యక్షుడుగా మేడి కిషన్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రావు, కోశాధికారిగా కాంతారావు, ఉపాధ్యక్షులుగా నర్సయ్య, వెంకటేశ్వర్లు, అదనపు కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా రాంచంద్రం, వాహిద్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాజేంధ ప్రసాద్, వేణుగోపాల్, నాగరాజు, ఎండి అక్బర్ అలీ, మూర్తి, మురళి, ఆడిటర్స్‌గా రవీందర్, అంజనేయులు, ముఖ్య సలమాదారులుగా రుద్ర మాణిఖ్యంలను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించినట్లు వారు తెలిపారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి



మెట్‌పల్లిలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

మెట్‌పల్లి, మార్చి, 31 : విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి ఉద్యోగాలు సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మెట్‌పల్లి జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం అన్నారు. ఆదివారం కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు వీడ్కోలు పార్టీ జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి మంచి భవిష్యత్‌కు పునాది వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మహాజన్ నర్సింహులు, కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, మెట్‌పల్లిలోని వివిధ కళాశాలల కరస్పాండెంట్లు రాజేశ్వర్‌గౌడ్, విజయేంద్ర, అహ్మద్, డైరెక్టర్లు దొంతుల శివకుమార్, బండారి కమలాకర్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.

ధర్మపురిలో వైభవంగా వేంకటేశ్వరుడి ఏకాంతోత్సవం



స్వామి వారి ఏకాంతోత్సవంలో పాల్గొన్న ఆలయ సిబ్బంది

ధర్మపురి, మార్చి 31: ధర్మపురి శ్రీ వేంకటేశ్వర స్వామి వారల ఏకాంతోత్సవం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు రాత్రి వేళలో అందంగా పూలతో అలంకరించిన స్వామి వారలకు ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను సేవలపై ఉంచి ఆలయం చుట్టూ ఏడుసార్లు ప్ర దక్షిణలు చేయించి సప్తావరణ పూజలు జరిపారు. అర్ధరాత్రి స్వామి వారల ఉత్సవ మూర్తులను ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్దకు తీసుకువెళ్లి పవళింపజేసి ఏకాంతోత్సవం నిర్వహించారు. యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్యా నేతృత్వంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, రమణాచారి, నరసింహమూర్తి, అర్చకులు కిరణ్, వంశీకృష్ణ, విజయ్, అరుణ్, నవీన్, మోహన్ తదితరులు అర్ధరాత్రి వరకు కార్యక్ర మాన్ని నిర్వహించారు. శ్రీ కొత్త నరసింహ స్వామి వారల పుష్ప యాగం కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారల పల్లకి సేవ ముందు చిన్నారుల నృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీ కాంత్‌రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు సంగనభట్ల దినేష్, పట్టణ ఆర్యవైశ్య, వర్తక సంఘాల అధ్యక్షులు మురికి శ్రీనివాస్, అక్కెనపెల్లి రాజేందర్, కోశాధికారులు రంగ శంకరయ్య, జక్కు దేవేందర్, ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జక్కు పద్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

ఆలయాల్లో భక్తులు పూజలు

ధర్మపురి క్షేత్రంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ శ్రీ వేంకటేశ్వర దేవాలయాల్లో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు. ఆలయాల్లో అందంగా పూలతో అలంకరణ చేసిన స్వామి వారలకు ఆస్థాన వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు అర్చకులు పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, రమణాచార్యా, నరసింహమూర్తి, అర్చకులు విజయ్, మోహన్, కిరణ్ స్వామి వారలకు అభిషేకం, ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం వేళలో భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేసి అభిషేకం, కుంకుమార్చనలు జరిపారు. అందంగా అలంకరణ చేసిన స్వామి వారల ను భక్తులు దర్శనం చేసుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శేషప్ప కళా వేదికపై రాత్రి వేళలో హైదరాబాద్‌కు చెందిన కులకర్ణి గంగాధర్ బృందంచే నిర్వహించబడిన కూడిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతో ఆక ట్టుకున్నాయి. గోదావరిఖనికి చెందని డాక్టర్ జ్యోతిరంగ బృందంచే కూచి పూడి నృత్య ప్రదర్శనలు రాత్రి వరకు భక్తులు తిలకించారు. చిన్నారులను ఆలయం పక్షాన ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ శాలువా కప్పి సన్మానించారు.



దాతలను సన్మానిస్తున్న ఈవో, సిబ్బంది



ప్రత్యేక పూజలు చేస్తున్న పండితులు

అన్నదానం కోసం దాతలకు సన్మానం

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పది రోజుల పాటు అన్నదానం కోసం ధన, వస్తు, సామగ్రి రూపేణా సహకారం అందించిన దాతలను ఆలయం పక్షాన ఈవో సంకటాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమానులు, వర్తక, వ్యాపారులు, కిరాణ షాపు, పెట్రోల్ బంక్, ప్రైవేట్ స్కూల్ యజమానులు, ఇతరత్రా సంస్థలకు చెందిన వారందరికి శాలువాలు కప్పి, మెమెంటోలు అందించి సత్కరించారు. ఇనుగంటి వినోద్‌రావు, రంగ శంకరయ్య, జక్కు దేవేందర్, ఇనుంటి వేంకటేశ్వర్‌రావు, గునిశెట్టి రవీందర్, మురికి శ్రీనివాస్, సాయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

● బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయానికి 11వ రోజు రూ 2,94,449 ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. వీటిలో వివిధ రకాల పూజల టిక్కెట్లు విక్రయించగా రూ 91,850 లభించగా, ప్రసాదాలు విక్రయం ద్వారా రూ 1,06,000 లభించాయి. అన్నదానం కోసం భక్తులు రూ 96,599 విరాళాలు సమర్పించినట్లు వివరించారు.

● బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి 9 గంటలకు శ్రీ కొత్త (ఉగ్ర) నరసింహ స్వామి ఏకాంతోత్సవం ఉంటుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శేషప్ప కళావేదికపై రాత్రి వేళలో హైదరాబాద్‌కు చెందిన సాయి సన్నిధి కూడిపూడి డ్యాన్స్ అకాడమీ నృత్య ప్రదర్శనలు, కల్వచర్లకు చెందిన సీహెచ్ విష్ణు బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉంటాయని ఈవో శ్రీనివాస్ తెలిపారు.

కేసీఆర్‌పై కోపంతోనే రైతులకు కాంగ్రెస్ శిక్ష

● జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

కథలాపూర్, మార్చి 31 : రాజకీయంగా కేసీఆర్‌పై కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కఠిన శిక్ష విధించిందని దీని కారణం గానే కాళేశ్వరం, ఎస్సారెస్పీ ఆయకట్టు ఎడారిలా మారిందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత ఆరోపించారు. ఆదివారం మండలంలోని భూషణరావుపేటలో ఎండిపోయిన వరి పొలాలను బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచం గర్వించదగ్గ రీతిలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి ప్రస్తుతం ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసి కష్ట కాలంలో ఉన్న రైతులకు ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఏ పల్లెకు వెళ్లినా పంటలు ఎండిపోయి రైతాంగం బోరును విలపిస్తోందని మంత్రులు ఎక్కడికైనా వెళ్లి పరామర్శిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రకృతి తెచ్చిన కరువు కంటే పాలకుల అవగానారాహిత్యం వల్లే పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతును రారాజు చేసిందని కాంగ్రెస్ మాత్రం అన్నదాతను రోడ్డు మీదికి తెచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి రైతులకు ఇస్తామని ప్రకటించిన రు. 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యం వల్లే వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. పలువురు రైతులు పంటలు ఎండిపోయి నష్టాలకు గురయ్యామని బోరున విలపించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వర్ధినేని నాగేశ్వర్‌రావు, చెల్లపల్లి అంజయ్య, మాజీ వైస్ చైర్మన్ సోమ దేవేంధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎంజీరెడ్డి, లోక శశి, మహేంధర్‌రెడ్డి, కల్లెడ శంకర్, ఏజీబీ మహేందర్ ఉన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత

ఏబీవీపీ పోస్టర్ ఆవిష్కరణ

రాయికల్, మార్చి 31: ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20, 21 తేదీల్లో నిర్వహించే కలల హరివిల్లు కార్యక్రమం పోస్టర్‌ను ఆదివారం రాయికల్ శాఖ ఏబీవీపీ నాయకులు ఆవిష్కరించారు. పట్టణ కార్యదర్శి బన్న హరీష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చిరునాత్మకతను బయటకు తీసి అంతరిం చిపోతున్న పాత పద్ధతులను మరల పునరుతి చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మనోజ్, శ్రావణ్, మణితేజ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

మల్లాపూర్, మార్చి, 31 : మండలంలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నల్లూరి గంగాధర్(34) అను వ్యక్తి జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. గ్రామానికి చెందిన నల్లూరి గంగాధర్ కొంత కాలం నుంచి మద్యానికి బానిసయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దులానికి చున్నితో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డడు. మృతుడు నల్లూరి గంగాధర్ భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాజన్న క్షేత్రంలో ఘనంగా పూర్ణాహుతి

- ముగిసిన శివ కల్యాణోత్సవాలు

వేములవాడ, మార్చి 31: వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి క్షేత్రంలో ఆదివారం పూర్ణాహంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శివ కల్యాణోత్సవాల్లో చివరిరోజు ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు శ్రీస్వామివారికి మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం పరివార దేవతార్చనలు, అభిషేకాలు, పారాయణాలు గావించారు. స్వామివారి కల్యా ణ మండపంలో ఔపాసనము, బలిహరణము, శేషహోమం, జయాదులు గావించారు. అనంతరం యాగశాలలో ఘనంగా పూర్ణాహూతి నిర్వహించారు. అనంతరం దేవతోద్వాసనము, నాకబలి, పుష్పయాగం, క్షేత్రపాలక బలి నిర్వహించారు. స్వామివారి త్రిశూల యాత్ర నిర్వహించి ధర్మగుండంలో అవబృధ స్నానం గావించారు. రాత్రి ఏకాదశావరణములు ఏకాంత సేవతో ఐదు రోజుల శివకల్యాణ ఉత్సవాలు ముగిసాయి.

● వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం ఆదివారం భక్తులతో రద్దీగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజే శ్వర స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని తరించారు. అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం సైతం భక్తులతో భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు బోనం మొక్కు చెల్లించుకున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్యాల, మార్చి 31: మల్యాల జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో విద్య అభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం మల్యాలలో ఆత్మీయ సమ్మెళనం నిర్వహించారు. పాఠశాలలో తమ గుర్తులను నెమరువెసుకు న్నారు. అలాగే తక్కళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 2006-07లో పదవ తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమావేశమై గెట్ టూ గెదర్ నిర్వహించుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు.

చెక్ పోస్టు వద్ద నగదు పట్టివేత

ధర్మపురి, మార్చి 31: మండలంలోని రాయపట్నం అంతర్ జిల్లా చెక్ పోస్టు వద్ద ఆదివారం పోలీసులు రూ 1,33,000 నగదు పట్టుకున్నారు. ధర్మపురి సీఐ రాంనర్సింహరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు ఉదయ్‌కుమార్, ఉమాసాగర్, సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేశారు. కారులో సరైన ధృవపత్రాలు లేని రూ 1,33,000 నగదు సీజ్ చేసి అధికారులకు అప్పగించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్యాక్స్ సంఘ కార్యదర్శి గాజంగి వేణు

జగిత్యాలరూరల్, మార్చి 31 : దళారులను నమ్మి మోసపో వద్దని జగిత్యాల సహకారసంఘం కార్యదర్శి గాజంగి వేణు అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్, మోర పల్లి, గొల్లపల్లె, జాబితాపూర్, బాలపల్లి, హన్మాజీపేట, పొరండ్ల గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గాజంగి వేణు ప్రారంభించారు. ఈసందర్భంగా వేణు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘ అదనపుకార్యదర్శి బోయినిరాజేష్ పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

గొల్లపల్లి, మార్చి 31 : గొల్లపల్లి మండలం మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జగిత్యాల రూరల్ మండలం ధరూర్ క్యాంపులో జరిగిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటిల్లో ప్రతిభ కనబరిచారు. ధరూర్‌లోని కోదండ రామాలయం కల్యాణ మండపంలో జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. పాఠశాలకు చెందిన అనుశ్రీ, శ్రీహర్షిణి బంగారు పథకాలు, రియా, కార్తీకలు వెండి పథకాలు, రేవతి, ప్రణీత, జాహ్నవి, శ్రీలత కాంస్య పతకాలు సాధించారు.


ఘనంగా 'ఈస్టర్' వేడుకలు

గొల్లపల్లి, మార్చి 31 : గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఆది వారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఏసుప్రభువు స మాధి నుంచి లేచి వచ్చిన సందర్భంను పురస్కరించుకుని జరుపుకునే ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆనందోత్సవాల నడుమ జరుపుకు న్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. ఈ సందర్భంగా ఫాస్టర్లు బైబిల్ ప్రవ చనాలను బోధించి ఏసుక్రీస్తు త్యాగాలను స్మరించారు. శాంతి, ప్రేమతో మానవులు జీవించాలని సందేశం ఇచ్చారు. క్రీస్తు బోధనలను అనుసరించాలని సూచించారు. ప్రతి మనిషి జీవితంలో ఎదురయ్యే సవాల్‌ను చూసి కుంగిపోకూ డదని, ఏసుక్రీస్తు చనిపోయి పునర్జీవం పొందడం మనిషి జీవితంలో ఎదురయ్యే సవాల్‌ను మనం జయించగలం అనే సారాంశం ఇందులో ఉందని బోధించారు.

బీర్‌పూర్: మండలంలోని మంగేళ, కొల్వాయి, నర్సింహులపల్లి, బీర్‌పూర్ గ్రామాలలో గల క్రైస్తవ ప్రార్థన మందిరాలలో ఆదివారం ఈస్టర్ వేడుకలను పురష్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన మందిరాలలో పాధర్లు భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలను అందించారు. చెర్చి పాధర్లు పౌలు, జోషప్, విజయ రాజు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: లోకానికే మహోదయం యేసు క్రీస్తు పునరుత్థానం అని జగిత్యాల రూరల్ మండలం పొలాస బేర్ షాబా చర్చ్ ఫాస్టర్ వసంత్‌కుమార్ అన్నారు. ఆదివారం ఈస్టర్ వేడుకలను పురష్కరించుకొని మండ లంలోని పొలాస చర్చ్‌తో పాటు వివిధ క్రైస్తవ దేవాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్ఞాన సువ ర్ణరావు, జేకోబ్, జకరయ్య దీవెనమ్మ, డానియేల్, ఎలి జబెత్‌రాణి, సురేష్, శ్రీనివాస్లు పాల్గొన్నారు.

ఇటు చీడపీడలు..అటు ఎండిన పంటలు..!



మొగిపురుగుతో దెబ్బతిన్న వరి పంట

● అడుగంటిన జలాలతో రైతులకు కష్టాలు
● రాళ్లవాగు ప్రాజెక్ట్ కింద భారీ నష్టాలు

కథలాపూర్, మార్చి 31 : ఆరుగాలం శ్రమించి పంటలు పండించి అన్నం పెట్టే అన్నదాతకు అడుగడుగునా కష్టాలు తప్పడం లేదు. ఓ వైపు పంటలకు రోగాలు ఆశించి నష్టాలు సంభవిస్తున్న క్రమంలో ఈ సారి అనూహ్యంగా అడుగంటిన భూగర్భ జలాల కారణంగా పంటలు ఎండి పోయి రైతులు మనోవేదనకు గురవుతున్నారు. బ్యాంకుల నుంచి రుణాలు సకాలంలో అందకున్నా వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి పెట్టుబడులు పెట్టిన రైతన్నకు ఎండిన పంటల వల్ల మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందమైంది.

● చీడ పీడలతో సతమతం

పంట వేసినప్పటి నుంచి వరి పంటపై రోగాలు విజృంభించగా రసాయనిక మందులు రైతాంగం ఇబ్బడి ముబ్బడిగా పిచికారి చేయాల్సి వచ్చింది. అయినప్పటికీ చీడపీడల సమస్య నుంచి విముక్తి లభించలేదు. వాతావరణం అనుకూలించకపోవడంతో బ్యాక్టీరియా తెగులు, మెడవిరుపు, అగ్గి తెగులు, శిలింద్రాలు ఆశించగా వాటి నివారణకు చర్యలు చేపట్టినా ఫలితం లభించలేదని రైతాంగం వాపోతోంది. ఈ క్రమంలో రైతులకు కోలుకులేని దెబ్బ తగిలింది

● రాళ్లవాగు, వరద కాలువ నీరు రాక భారీ నష్టం

నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి మండలంలోని కోనాపూర్‌లో నిర్మించిన రాళ్లవాగు ప్రాజెక్ట్ కుడి కాలువ వరదల వల్ల తెగి పోగా నీరంతా వృధాగా వాగులో పడిపోతోంది. గడిచిన నాలుగు మాసాల నుంచి కాలువకు నీరు రాకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లలో నీరు ఇంకిపోయాయి. దీంతో పంటలు పండుతాయని ఆశించిన రైతులకు భారీ నష్టమే సంభవించింది. సుమారు 300 ఎకరాల మేర పంటలు ఎం డిపోయాయి. వరద కాలువపై ఆధారపడి పెగ్గెర్ల, ఊట్‌పల్లి, బొమ్మెన, కథలాపూర్, దుంపెంట, తక్కళ్లపల్లి రైతులు పంటలు సాగు చేసుకోగా మరికొద్ది రోజుల్లో చేతికి రానుంది. అయితే వరద కాలువకు అటు రివర్స్ పంపింగ్, ఇటు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. దీంతో రైతాంగం రోడ్డెక్కి ఆందోళనలు చేపడుతున్నారు. మండలంలో 21 వేల ఎకరాల్లో రబీ సీజన్‌లో వరి పంటను సాగు చేస్తున్నారు. ఓ వైపు రోగాలు మరో పక్క భూగర్భ జలాల సమస్యతో సుమారు వెయ్యి ఎకరాల మేర పంటలు దెబ్బతింటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.



అడుగంటిన వరద కాలువ



ఎండిపోయిన బావి